# రమ్యభారతి

సాహిత్య త్రైమాస పత్రిక

మే- జూలై 2016 వెల.రూ.10/-









- రచయిత్రి సోమిసెట్టి స్వర్ణలత ఇకలేరు
- శ్రీమతి కోపూరి మాణిక్యమ్మ స్మారక నానీల పోటీ విజేతలు
- కథలు, కవితల పోటీల వివరాలు

కవిత

# ❈ గుండె తడి ఊటలో... ❈



ఎందుకను కుంటున్నావు
మౌనం ముద్ర అమాయకత్వమని?
గుండె తడి ఊటలో
ఎప్పుడైనా తొంగి చూశావా?
దొర్లుతున్న మమకారపు అలజడిలో
ఎప్పుడైనా సందడి చేశావా?
కనీసం నీకు నువ్వే
గుబురుగున్న పచ్చదనపు చెట్టుకింద
ఎప్పుడైనా పలకరించావా?
చెట్టు వాసన, మట్టివాసన, ఎండగాలక్కడ
ఎప్పుడైనా పీల్చావా?
కిలకిల రావాల కూతల్ని
ఎప్పుడైనా విన్నావా?
గలగల పారే యేరు శబ్దాన్ని
ఎప్పుడైనా గమనించావా?
అంతెందుకు...
మా ఊరు రండి
రాత్రి వేళల్లో సముద్ర ఘోషని విందురుగానీ...
నన్ను పల్లెటూరి బైతంటావా?
మౌనం ముద్ర నాది కావొచ్చుగానీ...
అమాయకత్వం మాత్రం
ఖచ్చితంగా నీదే...
ఛాయానికి గాయం మానొచ్చు
విలువకయ్యే గాయం మాత్రం
మానదు సుమా!



– అడ్దూరి వెంకటరమణ 9848791635

సంతాపం: రచయిత్రి సోమిశెట్టి స్వర్ణలత జూలై 3న హఠాత్ మరణం పొందారు. రచయిత్రిగా ఎదుగుతున్న క్రమంలో.. అతి చిన్నవయస్సులోనే ఆమె మరణించడం బాధాకరం. 'రమ్యభారతి' సంపాదకత్వం అశ్రుతర్పణ వదనాలతో ఆమెకు నివాళులర్పిస్తున్నది.

# రమ్యభారతి
సాహిత్య త్రైమాస పత్రిక

సంపాదకుడు :
**చలపాక ప్రకాష్**

**గౌరవ సంపాదకులు :**
**సోమేపల్లి వెంకట సుబ్బయ్య**

**గౌరవ సలహాదారులు:**
**వేముల హజరత్తయ్యగుప్త**

సంవత్సర చందా : రూ.**40/-** | జీవిత చందా. రూ.1000/-

**సంపుటి: 13 సంచిక: 2**
**మే - జూలై 2016**



రచనలు పంపవలసిన చిరునామా :
సంపాదకుడు, 'రమ్యభారతి' సాహిత్య త్రైమాసపత్రిక,
పి.బి.నెం.5, 11-57/1-32 రెండవ అంతస్తు, జె.ఆర్. కాంప్లెక్స్, రజక వీధి,
విజయవాడ-520 001. ఫోన్ : 92474 75975
Email: ramyabharati_quarterly@yahoo.co.in


## విషయసూచిక...


మీతో ఓ నిముషం ....................................................4
నానీల పోటీల వివరాలు............................................ 5
ప్రథమ బహుమతి పొందిన నానీలు ..................................6
వేకువ పిట్ట (పుస్తక పరిచయం).............గబ్బిట దుర్గాప్రసాద్ .............7
వ్యక్తిత్వ వికాస గ్రంథంగా నాన్న ......... డా॥ చెంగల్వ రామలక్ష్మి ..............8
హాస్యభారతి-సాహిత్య వార్తలు .......................................11
ద్వితీయ బహుమతి పొందిన నానీలు ...................................12
సమీక్ష ............................................(శీర్షిక)....................13
కొత్త ఆవిష్కరణలు ............................ (శీర్షిక) ....................17
తృతీయ బహుమతి పొందిన నానీలు ....................................18
నానమ్మ (కథ) ............................. బొందల నాగేశ్వరరావు ..............19
కవిత ..............................................................22
పోటీలలో ప్రోత్సాహక బహుమతి పొందిన నానీలు ..........................23
అభిరుచి ..................................... (శీర్షిక) .....................24
పోటీలలో ప్రోత్సాహక బహుమతి పొందిన నానీలు ..........................25
సభలు-సమావేశాలు ....................................................26
పోస్ట్‌కార్డు కథలు ....................................................27
సభలు- సమావేశాలు ....................................................28
నేను సైతం ................................... (శీర్షిక) .....................29
పోటీలలో ప్రోత్సాహక బహుమతి పొందిన నానీలు ..........................30
మా ఊళ్లో వానొచ్చింది ...................ఎం.ఆర్.వి.సత్యనారాయణమూర్తి ...................32
పుస్తక పరిచయాలు ....................................................34
అత్త కావాలా?.. అమ్మ కావాలా? (కథ)........... కె.వి.లక్ష్మణరావు ...................35
పోటీలలో ప్రోత్సాహక బహుమతి పొందిన నానీలు ..........................37
కార్డు కథ ............................................................ 38
మారాలి (కవిత) ................. పెళ్ళకూరు జయప్రద సోమిరెడ్డి ......................39


ముఖచిత్రం:
**భువి నుండి దివికేగిన రచయిత్రి సోమిశెట్టి స్వర్ణలత**




మీతో ఓ నిమిషం...




# తెలుగుకు వెలుగేది?

**అ**త్యాధునికంగా రూపొందిన నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అయిన విజయవాడ బస్టాండ్‌ను ఒకసారి సందర్శించండి. అది బస్టాండా.. లేక పొరపాటున ఎయిర్‌పోర్ట్‌కి వచ్చేసామా.... వినోదాల మల్టిప్లెక్స్ థియేటర్ కొచ్చేసామో అన్న భ్రమ కలగక మానదు. ఇంత అభివృద్ధిని చూసి అందరూ ఆనందించడం సబబే. కానీ ఒక తెలుగువాడు ఈ బస్టాండ్‌ని సందర్శిస్తే ఆ ఆనందం ఎంతో సేపు నిలవదు. కారణం.. అక్కడ మచ్చుక్కి ఒక తెలుగు పదం కూడా కనబడదు. తెలుగు కనబడదేంటీ అని అనుకోకండి. మనం ఇప్పుడు సింగపూరో, మలేషియానో, జపాన్‌లోనో ఉన్నామని అనుభూతిని పొందండి. ఎందుకంటే అక్కడున్న బోర్డులలో 'బస్సులు దిగు స్థలం' అని ఉండడానికి బదులు 'ఎరైవల్' అని, ఎక్కే చోట 'డిపాచ్యూర్' కనిపించడమే కారణం.. ఇక సిటీబస్టాండ్ ఆధునీకరించి 'బస్ పోర్టు'గా నామకరణ చేసి 'ఎయిర్‌పోర్ట్'కు ఉండవల్సిన హంగులు అద్దారుగానీ కనీసం ఏఏ బస్సు ఎక్కడికి చేరుకుంటుందో తెలిపే బోర్డులో కనీసం ఒక్క తెలుగు పదం మచ్చుకైనా కనిపించకపోవడం విచిత్రం. దీనిబట్టి చూస్తే మనం తెలుగు రాష్ట్రంలో ఉన్నామో, ఇతర దేశంలో ఉన్నామో అర్థం కాకుండా ఉంది. తెలుగు రాష్ట్రమైన మన ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు అత్యున్నత ప్రమాణాలతో, సధుపాయాలతో ఆధునీకరించడాన్ని అభినందించతగ్గ విషయమే గానీ, తెలుగు నేల అయిన మన రాష్ట్రంలో అసలు తెలుగే లేకుండా చేస్తున్న వైనాన్ని ప్రతి ఒక్క తెలుగువాడూ తీవ్రంగా నిరశించవలసిన దుస్థితి ఏర్పడింది.

వచ్చేవి కృష్ణా పుష్కరాలు. రాష్ట్రం నలుమూలల నుంచి అనేక మంది పండితులు, పామరులు విజయవాడకి అశేష సంఖ్యలో తరలి వస్తారు. అటువంటి సందర్భంలో ఆంగ్లభాషరాని ఆర్టీసీ ప్రయాణీకులు ఎంత ఇబ్బందికి గురవుతారో అన్న కనీస ఆలోచన కూడా కలగకపోవడం నిజంగా సిగ్గుచేటు. (కనీసం అక్కడున్న హోటల్ వారు ఏర్పరిచిన బోర్డు ఇంగ్లీషుతోపాటు తెలుగులో 'భోజనశాల' అని చక్కగా రాయించడం చూసైనా) ఇప్పటికైన జరిగిన తప్పిదాన్ని గ్రహించి ఆర్టీసి అధికార్లు ఈ బోర్డులను వెంటనే తెలుగులోకి మార్చాలి. లేకుంటే విజయవాడతో పాటు రాష్ట్రంలోని కవులు, రచయితలు, భాషాభిమానులు, సాహిత్య కళా సంస్థలతో మరో భాషా ఉద్యమం లేవక తప్పదుగాక తప్పదు.

**– చలపాక ప్రకాష్, సంపాదకుడు**

**వార్త: మే 31న విజయవాడలో ఆ.ప్ర.శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ షష్ఠిపూర్తి సందర్భంగా 'తెలుగుభాషా సంస్కృతిక సమ్మేళనం' అత్యంత ఘనంగా జరిగింది.**

# శ్రీమతి కోపూరి మాణిక్యమ్మ స్మారక నానీల పోటీ విజేతలు

ఇటీవల 'రమ్యభారతి' ఆధ్వర్యంలో ప్రప్రథమంగా శ్రీమతి కోపూరి మాణిక్యమ్మ స్మారకార్థం వారి కుమారులు **కోపూరి రామచంద్రరావు, కోడలు రచయిత్రి కోపూరి పుష్పాదేవి** నానీల పోటీలు నిర్వహించిన సంగతి పాఠకులకు విదితమే.

ఈ పోటీలకు రెండు పదులకు మించి నానీ ప్రవేశాలు ఉండవని భావించాము. కానీ దాదాపు గడువు తేదికి 72మందికి పైగా నానీ కవులు ఈ పోటీలలో పాల్గొనటం నిజంగా మాకు ఆశ్చర్యమేసింది. ఇంతమంది ఔత్సాహిక నానీ కవులున్నారా అని అన్నది మా ఆశ్చర్యానికి కారణం. చాలమంది కొత్తవారు కూడా ఈ పోటీలలో పాల్గొనటం, నానీల నియమం ఏంటో కూడా తెలియనివారు పాల్గొనటం, నిజంగా కొత్త వారు సాహిత్యరంగంలోకి ప్రవేశిస్తున్న తీరుకు ఆనందం కలగజేస్తోంది. వచ్చిన నానీల్లో ఉత్తమంగా ఉన్న నానీలను న్యాయనిర్ణేత **శ్రీమతి పెళ్ళకూరు జయప్రదా సోమిరెడ్డి** బహుమతులకు ఎన్నిక చేసారు. సకాలంలో విజేతల వివరాలు తెలిపినందుకు జయప్రద గారికి, పోటీలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసిన అందరికి మా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.

విజేతల వివరాలు-

**మొదటి బహుమతి: రూ.500/- పొందిన విజేత: ఎస్.ఆర్.పృథ్వి- రాజమండ్రి**

**ద్వితీయ బహుమతి: రూ.400/- పొందిన విజేత: వియోగి- కర్నూలు**

**తృతీయ బహుమతి: రూ.300/- పొందిన విజేత: నాగేంద్ర-మహబూబ్‌నగర్**

ప్రోత్సాహక బహుమతులు నాలుగు, ఒకొక్కటి రూ.200/- చొప్పున పొందిన విజేతలు: **1) అవ్వారు శ్రీధరబాబు- నెల్లూరు**

**2) మల్లవరపు వెంకటరావు - ఖమ్మం**

**3) ఎస్.ఎం.సుభానీ- గుంటూరు**

**4) మెట్టా నాగేశ్వరరావు - బయ్యనగూడెం**

బహుమతి పొందిన నానీలను ఈ సంచికలో ప్రచురిస్తున్నాము. విజేతలకు నగదు బహుమతులు పోస్ట్ ద్వారా పంపబడతాయి. ముందుగా తెలిపినట్లే సాధారణ ప్రచురణకు నానీలను స్వీకరించట్లేదు. గమనించగలరు. **- సంపాదకులు**

**వార్త: జూలై 9న విజయవాడలో 'అరసం - సాహితీమిత్రులు' సంయుక్త ఆధ్వర్యంలో పి.ని.సునీల్‌కుమార్ రచన 'నీలవేణి' పుస్తకావిష్కరణ సభ జరిగింది.**

# శ్రీమతి కోపూరి మాణిక్యమ్మ స్మారక నానీల పోటీలలో

## ప్రథమ బహుమతి రూ.500/-పొందిన నానీలు




బ్రతుకు బాట
శ్రమ పాట
కనిపించేదంత
అపస్వరాల సంత

❀ ❀ ❀

నిజం నిప్పు
ధనం నివురు
నివురు చాటున
బూడిదైన నిజం

❀ ❀ ❀

పగలు వెళ్తుంది
రాత్రి వస్తుంది
రెండూ నడిస్తేనే
రోజు గడుస్తుంది

❀ ❀ ❀

రైతులవి
నిక్కచ్చి త్యాగాలు
నాయకులవి
దారితప్పిన రాజకీయాలు

❀ ❀ ❀

స్వార్థ మొక
అదృశ్య అగ్నిశిఖ
దారిస్తే నిన్నే
దహిస్తుందిక

❀ ❀ ❀

కలలు అలలై
ఊరిస్తాయి
కొందరు బతికేస్తారు
ఊహిస్తూ కలలు

❀ ❀ ❀

రక్త దాహంలో
ఉగ్రవాదం
శాంతి బాటలో
మానవతా వాదం

❀ ❀ ❀

మంచి చేసినా
పోట్లాడేది కొడుకు
పోట్లాడినా
మంచి చేసేది అమ్మ

❀ ❀ ❀

పచ్చదనం వెన్నుకి
చీడ పట్టింది
వెచ్చదనం జ్వాలై
కాల్చి పోయింది

❀ ❀ ❀

నాయకుల ఆస్తుల చుట్టూ
పోలీసులు
సామాన్యుల ఇళ్ళ చుట్టూ
దొంగలు

- ఎస్.ఆర్.పృథ్వీ
9989223245

వార్త: విజయవాడలో జూలై 3న 'అనేక' బుక్ షాప్‌లో కవి శిఖామణి సంపాదకత్వంలో వెలువడుతున్న 'కవిసంధ్య' త్రైమాసపత్రిక పరిచయ సభ జరిగింది.

## పుస్తక పరిచయం:

### వేకువ పిట్ట (కవిత్వం)

**రచన: ఎస్.ఆర్.భల్లం: పుటలు: 84; వెల: రూ.100/-; ప్రతులకు: భల్లం సామ్రాజ్యలక్ష్మి, 4-87-12, ఇందిరానగర్, గాంధీబొమ్మ సెంటర్, తాడేపల్లిగూడెం- 534 101**




ఎస్.ఆర్.భల్లంగారి 'వేకువ పిట్ట' 56 కవితల సంపుటి. సందర్భానుసారం చెప్పినవి, అనుభవంతో స్పందించి రాసినవి, చెప్పాలని చెప్పిన కవితలివి. చాలా సాంద్రమైన కవిత్వం ఉంది. సుతిమెత్తగా చెప్పాల్సిన చోట చెబుతూ, అవసరమైనప్పుడు బల్లెంతో పొడిచినట్లు చెప్పడం భల్లం వారి ప్రత్యేకత.

బుజ్జాయి అనే కవితలో "చిగురు ముందు చెట్టు శీర్షాసన మేయడంగా" ఉందట. "మరచెంబు" తీపి జ్ఞాపకాలు నేమరేస్తూ "బియ్యం గింజ మీద తాజ్‌మహల్‌ని చిత్రించినట్లు- సంప్రదాయాన్ని వదులుకోలేని- ఈ మరచెంబు ఎన్నెన్ని రుచుల్ని గర్భీకరించుకొందో" అన్నారు.

పల్లెటూరిలోని "ఈతకొలను, పూత రేకూ-గున్నమావీ, గిలకబావి-గుడ్డ ఊయల, బడి బంగళా" అన్నీ ఇప్పుడు "రంగుల కరెన్సీ కంపే" కొడుతున్నాయట. "వంగడాల కోసం- లొంగడాలు మొదలయ్యాక- పెంట ఎరువు సారం కంటకింపు" అయిన్దంటారు "పల్లె విత్తనం"లో. "ధింసా" కవితలో "ధింసా అంటే- నది మీద యెగిరి- మైదానంలో కురిసే వర్షం కాదు- పురాతనం మట్టిలోంచి- ప్రేమగా వీచే నాట్య సుగంధ సమీరం" అనే అర్థం చెప్పారు. తల్లికి జ్ఞానబోధ చేస్తూ "అమ్మాయీ! బుడ్డోడిని ఏడవనివ్వకు- దేహం దేవిడీలో- ధింసా స్వరాలు మటుమాయమౌతాయేమో" అని సందేహం వెలిబుచ్చారు. సహజత్వానికి గొప్ప ఉదాహరణ ఈ కవిత. తండ్రి కవి సుధానిధి భల్లం తిరుపతి రాజుగారిని గుర్తుతెచ్చుకుంటూ 'నాయనా' కవితలో "మనిద్దరి మధ్య దివ్య భాష తప్ప- ద్రవ్య భాష ఎప్పుడూ స్పర్శించేది కాదు" అనటం వారి ఆత్మీయ బంధానికి నిదర్శనం. పుస్తకం శీర్షిక అయిన 'వేకువ పిట్ట' కవితలో రోడ్డు ప్రమాదంలో మరణించిన విలేఖరి మిత్రునికి అశ్రుతర్పణం చేస్తూ అతడు "గ్లోబల్ తోడేళ్ళ నోళ్ళకి- మానవీయ వలువల మాంస ఖండాల్ని అందించే- రాజకీయ ఋతువులలో కూడా- ఒక నులివెచ్చని స్పర్శలా మెలగుతాడు" అని మెచ్చుకొన్నారు.

పొలం భాష అయిన 'మునుం పాట'లో "కనుపాపా మనదే, కను రెప్పా మనదే- చూపులే మనవికావు- బతుకు సరుకుగా మారినప్పుడే- మనిషి కలలు ఎప్పుడో చెదరిపోయాయి- మనసు పొరలు ఎప్పుడో చిరిగి పోయాయి" అని ఆవేదన చెందాడు కవి. "ఆరుద్ర పురుగు తోల్వాని మట్టి పుటలో- మునుం పాట చరణాలేమయ్యాయో- నాగేటి చాలులో రైతు నాటుకొన్న- ఆశల విత్తనాలేలా బుగిలి పోయాయో" అని రైతు దయనీయ స్థితిని కవితాత్మకం చేశారు. అన్నం కారియర్లు అందించే అసిరిగాడిని ఆకలి కబలిస్తే స్పందించి 'అమ్మలాంటి అతడు' రాశారు. "ఆకలి బెబ్బుల్ని హతమార్చడానికి - ఆత్మీయ ఆహార ఆయుధం తెచ్చిన ఇతడిని- గౌరవించకుండా ఎలా ఉండగలను?" అని సహవేదన చెందారు, సానుభూతి వర్షించారు. ఇలా చాలా రసార్ద్రంగా, కమనీయంగా మూలాలలోకి వెళ్ళి కవిత్వం చెప్పారు. ప్రతి కవిత కదిలించేదే- కర్తవ్యం బోధించేదే. సానుభూతి కురిపించేదే. 2004-2014 కాల వ్యవధిలో అంటే పదేళ్ళలో రాసిన చిక్కని చక్కని కవిత్వమే ఇది. **- గబ్బిట దుర్గాప్రసాద్**

**వార్త: జూన్ 18న విజయవాడలో 'హాసం క్లబ్' ఆధ్వర్యంలో "శ్రీశ్రీ'పై ప్రత్యేక కార్యక్రమం జరిగింది.**

ప్రత్యేక పరిచయం

# వ్యక్తిత్వ వికాస గ్రంథంగా 'నాన్న'

– డా॥ చెంగల్వ రామలక్ష్మి




ఆచార్య కొలకలూరి మధుజ్యోతి రచించిన 'నాన్న' జీవిత చరిత్ర ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. ఇనాక్‌గారి బహుముఖ ప్రజ్ఞత్వం ఈ రచనలో ఆమె చక్కగా ఆవిష్కరించారు. రచయిత్రి శైలి ఆద్యంతం సరళంగా పుస్తకాన్ని వదిలిపెట్టకుండా చదివించేట్లుగా ఉంది.

జీవిత చరిత్ర రాయటమంటే చాలా కష్టం. వాస్తవాలను చెప్పాలి. పాఠకులకు విసుగు కలగకుండా ఆసక్తికరంగా చెప్పాలి. ఈ ప్రయత్నంలో రచయిత్రి పూర్తిగా కృతకృత్యులయ్యారని చెప్పవచ్చు.

ఇనాక్‌గారు స్వయంకృషితో, పట్టుదలతో జీవితంలో ఒకొక్క మెట్టూ ఎక్కిన విధానం ఈ పుస్తకం చక్కగా వ్యక్తం చేస్తుంది. వారి రచనా వ్యాసంగంలోని వైవిధ్యం పాఠకులను ఆశ్యర్య చకితులను చేస్తుంది. ఎన్నెన్ని రచనలు చేశారు వారు? ఇనాక్ గారి గురించి తెలిసినది చాలా తక్కువ. ఈ పుస్తకం ద్వారా తెలుసుకున్నది చాలా ఎక్కువ. ఇష్టంతో చేసే పని ఎంత కష్టాన్నైనా భరించేటట్లు చేస్తుంది. చిన్నతనంలో ఇనాక్‌గారు పరీక్ష రాయటానికి తమ ఊరి నుంచి గుంటూరు వెళ్ళటానికి రైలు టికెట్‌కి ఆరు పైసలు చేతిలో లేక రైలు పట్టాల వెంట పరుగెత్తి, పరుగెత్తి సమయానికి పరీక్ష హాలుకి చేరుకుని పరీక్ష రాసి కృతకృత్యులవటం వెనుక చదువు పట్ల వారికున్న శ్రద్ధ, దీక్ష, ఇష్టాలను తెలియజేస్తాయి. సమస్త సౌకర్యాలు తల్లిదండ్రులు తమ పిల్లలకు కలగజేస్తున్నా చదువును నిర్లక్ష్యం చేస్తున్న వారెందరో నేడు! ఇటువంటి సంఘటనలు నేటి యువతకు ఎంత స్ఫూర్తినిస్తాయో మాటల్లో చెప్పలేం!

పిహెచ్.డి.లో సీటుకోసం తొమ్మిదేళ్ళు అవిశ్రాంత పోరాటం కూడ వారి మనసును ఎంత అతలాకుతలం చేసిందో అర్థమవుతోంది. విధి నిర్వహణలో వారు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని అధిగమించడంలో చూపించిన సమర్థత, దక్షత, సంయమనం, నిర్భీతి పాఠకులకు ఎంతో స్ఫూర్తినిస్తాయి. సామాజిక స్పృహతో చేసిన వారి రచనలనేకం పఠితలను ఆలోచింపజేస్తాయి, ఆవేదనను కలిగిస్తాయి, మమేకం చేస్తాయి.

ఇనాక్‌గారి 'తలలేనోడు' కథ నేను ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యాంశంగా బోధించాను. ఈ నాలుగేళ్ళుగా 'ఆకలి' కథను డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు బోధిస్తున్నాను. ప్రతి ఏడాది ఈ కథను వినే విద్యార్థుల ముఖాలలో ఒక బాధ కన్పిస్తుంది నాకు. ఏడేళ్ళ పసిపిల్ల చిన్ని ఆకలికి బలైపోయిన విధానం ఈ కథలో హృదయ విదారకంగా చిత్రించారు. అతిశయోక్తి అన్పించవచ్చుగాని, ఒక సంవత్సరం ఒక విద్యార్థిని ఈ కథ చివరికి వచ్చేసరికి చిన్ని లారీ కింద పడి ప్రాణాలు కోల్పోవటం విని తరగతి గదిలో వెక్కి వెక్కి ఏడ్చింది. అంతగా విద్యార్థులను కదిలిస్తోందీ కథ.

'ఆకలి' కథ ఆంగ్లంలో, 'తలలేనోడు' హిందీలో బుద్ధాగా అనువాదమయాయన్న విషయం

**వార్త: జూలై 10న ఒంగోలులో 'ప్రకాశంజిల్లా రచయితల సంఘం' ఆధ్వర్యంలో ఔత్సాహిక రచయితలను తయారుచేసే 'గజల్స్ వర్క్‌షాప్' జరిగింది.**

నాకూ కొత్తది. అలాగే 'పాలేరు' నాటకంలో ఇనాక్‌గారు వెంకన్న పాత్ర చేశారనే విషయం ఇప్పుడే తెలిసింది. ఈ రెండు విషయాలు నా విద్యార్థులకు చెపుతాను. వాళ్ళకు 'ఆకలి' కథ ద్వారా ఇనాక్‌గారు తెలుసు. 'పాలేరు' నాటకం ఉపవాచకంగా తెలుసు. ఇనాక్‌గారి రచనలు ఇంగ్లీషు, హిందీ, తమిళం, కన్నడ భాషలలోకి అనువాద మయ్యాయని ఈ పుస్తకం ద్వారానే తెలుసుకున్నాను.

ముఖ్యంగా ఇనాక్‌గారు తాము పుట్టి పెరిగిన ఊరు వేజెండ్లలో తను ఎంతో ప్రేమించి, గౌరవించిన తల్లి, భార్యల పేరుతో స్మృతి భవనం కట్టించటం, ఆ భవనాన్ని తన మనవలతో ప్రారంభోత్సవం చేయించటం ఎంతో ఆదర్శంగా ఉంది. ఇప్పటికీ పల్లెప్రజలు వివాహాది శుభకార్యాలను ఉచితంగా ఇందులో జరుపుకుంటూ ఉండటం, భవన సంరక్షణకు ఇనాక్‌గారు బ్యాంకులో డబ్బు వేసి వుంచటం ఇవన్నీ చాలా ఆశ్చర్యపరుస్తున్నాయి. ఈ రోజుల్లో కళ్యాణ మండపాలకు ఒక రోజుకే ఎంత అద్దె కట్టవలసి వస్తోంది? అలాంటిది పైసా ఖర్చు లేకుండా, పల్లెప్రజలు శుభ కార్యాలకు ఉచితంగా వాడుకుంటున్నారంటే ఇది ఎంతో గొప్ప విషయం. ఆ భవనంలో ఇనాక్‌గారి గ్రంథాలయంలో విలువైన పుస్తకాలు, కళ్యాణ మండపం తప్పక చూడాలనుకుంటున్నాము.

చదువు కోసం తపన పడిన విద్యార్థిగా, ఉద్యోగ నిర్వహణలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని నిలచిన ధీశాలిగా, కవిగా, రచయితగా, నాటకకర్తగా, విమర్శకునిగా, పరిశోధకునిగా, ఎన్నో ఉన్నత పదవులందుకున్న మహోన్నత వ్యక్తిగా వీరి విశ్వరూపం ఈ 'జీవిత చరిత్ర'లో కన్పిస్తుంది. ఒక మంచి కొడుకుగా, భర్తగా, తండ్రిగా కుటుంబంలో మమతానురాగాలను పంచిన, పెంచిన ప్రేమమూర్తిగా ఈ రచనలో ఇనాక్‌గారు కన్పిస్తారు. ఉద్యోగ జీవితంలో అత్యున్నత ఉపకులపతి పదవి, సాహిత్యంలో అత్యున్నత పురస్కారం 'పద్మశ్రీ' మరెన్నో పురస్కారాలు, బిరుదులు వీరి పట్టుదలతో కూడిన కృషికి నిదర్శనాలు. నిరాశా నిస్పృహలకు లోనయి కృంగిపోయేవారికి, ముఖ్యంగా యువతరానికి ఈ పుస్తకం మంచి వ్యక్తిత్వ వికాస గ్రంథంగా ఉపకరిస్తుందని నా నమ్మకం. యువత ఇటువంటి పుస్తకాలను చదివి తమ వ్యక్తిత్వాన్ని వికసింపజేసుకోవాలి. తమ లక్ష్యాలను, ఆశయాలను, కలలను సాకారం చేసుకోవాలి.❁

**'నాన్న'** ('పద్మశ్రీ' గౌరవ స్వీకర్త ఆచార్య కొలకలూరి ఇనాక్ జీవిత చరిత్ర)
రచన: ఆచార్య కొలకలూరి మధుజ్యోతి; పుటలు:216; వెల:రూ.180/-;
ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషర్స్, అన్ని బ్రాంచీలలో



జూన్ 26న వరంగల్‌లోని 'సోమనాథ కళా పీఠం' వారు ప్రముఖ భాషా సేవకుడు గుడిమెట్ల చెన్నయ్‌ని సత్కరించిన చిత్రం. చిత్రంలో ఇతర పురస్కార గ్రహీతలు, అతిథులతో గుడిమెట్ల చెన్నయ్య.

**వార్త: జూలై 3న విజయవాడలో 'ఎక్స్‌రే- నెలనెలా వెన్నెల'లో భాగంగా 'తెలుగుభాషా-సంస్కృతి-పరిరక్షణ' అంశంపై కవిసమ్మేళనం జరిగింది.**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ramyabharathi+May+to+July+2016**

* * *